## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٣١٢١ - [ ٢٤ ] ( متفق عليه ) (٩٣٥/٢)

عَنْ أُمِّ سَلَمَةَ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ عِنْدَهَا وَفِي الْبَيْتِ مَخَنَّثٌ فَقَالَ: لِعَبْدِ اللهِ بْنِ أَبِيْ أُمَيَّةَ أَخِيْ أُمِّ سَلَمَةَ: يَا عَبْدَ اللهِ إِنْ فَتَحَ اللهُ لَكُمْ غَدًا الطَّائِفَ فَإِنِّيْ أَدُلُّكَ عَلَى ابْنَةِ غَيْلَانَ فَإِنَّهَا تُقْبِلُ بِأَرْبَعٍ وَتُدْبِرُ بِثَمَانٍ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "لَا يَدْخُلَنَّ هَؤُلَاءِ عَلَيْكُمْ"

3121. (24) [2/935-ఏకీభవితం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఆమె ఇంటికి వచ్చారు. అప్పుడు ఇంట్లో ఒక కొజ్జా కూర్చొని ఉన్నాడు. వాడు ఉమ్మె సలమహ్ సోదరుడు, 'అబ్దుల్లాహ్ బిన్ అబీ ఉమయ్యతో, "ఓ 'అబ్దుల్లాహ్! ఒకవేళ అల్లాహ్(త) నీకు రేపు 'తాయిఫ్‌పై విజయం ప్రసాదిస్తే, నేను 'గీలాన్ అమ్మాయిలను చూపిస్తాను. వారు నాలుగు మడతలతో వస్తారు. ఎనిమిది మడతలతో వెళ్తారు. అంటే వారు బొద్దుగా ఉంటారు. అరబ్బులు బొద్దుగా ఉండే స్త్రీలంటే ఇష్టపడేవారు. అందు వల్ల వారిని పొగుడుతున్నాడు. అది విన్న ప్రవక్త (స), 'ఇకముందు ఇటువంటి వారిని ఇంట్లోకి రానివ్వ కండి,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

ఎందుకంటే, వారు మన స్త్రీల అందచందాలను వివరించి ఉపద్రవాలకు గురిచేస్తారు.

٣١٢٢ - [ ٢٥ ] ( صحيح ) (٩٣٦/٢)

وَعَنِ الْمِسْوَرِ بْنِ مَخْرَمَةَ قَالَ: حَمَلْتُ حَجَرًا ثَقِيْلًا. فَبَيْنَا أَنَا أَمْشِيْ سَقَطَ عَنِّيْ ثَوْبِيْ فَلَمْ أَسْتَطِعْ أَخْذَهُ فَرَآنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَقَالَ لِيْ:"خُذْ عَلَيْكَ ثَوْبَكَ وَلَا تَمْشُوْا عُرَاةً". رَوَاهُ مُسْلِمٌ.

3122. (25) [2/936-దృఢం]

మిస్‌వర్ బిన్ మ'ఖ్‌రమహ్ (ర) కథనం: నేను బరువైన రాయిని ఎత్తుకొని వెళుతున్నాను. నా లుంగీ జారిపోయింది. నేను పట్టుకోలేకపోయాను. శరీరం అంతా బయటపడింది. ఆ స్థితిలో ప్రవక్త (స) నన్ను చూసి, 'దుస్తులు ఎత్తికట్టుకో, అలా నగ్నంగా నడవకు,' అని హితబోధ చేసారు. (ముస్లిమ్)

٣١٢٣ - [ ٢٦ ] ( ضعيف ) (٩٣٦/٢)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: مَا نَظَرْتُ أَوْ مَا رَأَيْتُ فَرْجَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَطُّ. رَوَاهُ ابْنُ مَاجَهُ

3123. (26) [2/936-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: నేను ప్రవక్త (స) మర్మాంగాన్ని ఎన్నడూ చూడలేదు. (ఇబ్నె మాజహ్)

సంభోగ సమయంలో ఒకరి మర్మాంగంపై ఒకరి దృష్టి పడితే అభ్యంతరం ఏమీ లేదు. కాని పడకపోవడమే మంచిది.

٣١٢٤ - [ ٢٧ ] ( ضعيف ) (٩٣٦/٢)

وَعَنْ أَبِيْ أُمَامَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "مَا مِنْ مُسْلِمٍ يَنْظُرُ إِلَى مَحَاسِنِ امْرَأَةٍ أَوَّلَ مَرَّةٍ ثُمَّ يَغُضُّ بَصَرَهُ إِلَّا أَحْدَثَ اللهُ لَهُ عِبَادَةً يَجِدُ حَلَاوَتَهَا". رَوَاهُ أَحْمَدُ.

3124. (27) [2/936-బలహీనం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒక ముస్లిమ్ దృష్టి అనుకోకుండా పరాయి స్త్రీ యొక్క ముఖారవిందంపై పడి వెంటనే అతడు దృష్టిని మరల్చు కుంటే, అల్లాహ్ (త) అతనికి ఎల్లప్పుడూ హృదయంలో తియ్యటి అనుభూతినిపొందే ఆరాధనను ప్రసాదిస్తాడు."

٣١٢٥ - [ ٢٨ ] ( ضعيف ) (٩٣٦/٢)

وَعَنِ الْحَسَنِ مُرْسَلًا قَالَ: بَلَغَنِيْ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "لَعَنَ اللهُ النَّاظِرَ وَالْمَنْظُوْرَ إِلَيْهِ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

3125. (28) [2/936-బలహీనం]

'హసన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇతరుల మర్మాంగాన్ని లేదా పరాయి స్త్రీ ముఖాన్ని అనవసరంగా చూసే వ్యక్తిపై, దృష్టి పడిన వారిపై అల్లాహ్ (త) అభిశాపం పడుతుంది." అనే వార్త నాకు అందింది. (బైహఖీ-షు'అబిల్ ఈమాన్)

=====

## ٢- بَابُ الْوَلِيِّ فِيْ النِّكَاحِ وَاسْتِئْذَانِ الْمَرْأَةِ

## 2. నికాహ్‌లో స్త్రీ సంరక్షకుడు, స్త్రీ అనుమతి

నికా'హ్ షరతులలో ఒకటి సంరక్షకుడు తప్పనిసరిగా ఉండాలి. స్త్రీ ఇష్టం లేనిది, సంరక్షకుడు లేనిదే నికా'హ్ జరుగదు. నిఘంటువులో వలీకి - మిత్రుడు, దైవభక్తుడు మొదలైన అర్థాలున్నాయి. ఎందుకంటే దైవాన్ని ఆరాధిస్తూ దైవమిత్రుడు అయిపోతాడు. ఇస్లామీయ భాషలో బుద్ధి జ్ఞానాలు గలవాడు, యుక్త వయస్సుకు చేరిన వారసుడని కూడా అర్థాలున్నాయి.

1. బంధుత్వం అంటే తండ్రి, కూతురు పెళ్ళి చేయటం, 2. యజమాని తన బానిసరాలి పెళ్ళి చేయటం, 3.

అధికారి అనాథుల నికా'హ్ చేయటం. నికా'హ్‌లో ఆమె కుటుంబం లోని అందరికంటే దగ్గరి బంధువే ఆమె వలీ, (సంరక్షకుడు). ఉదా: తండ్రి, తాత, సోదరుడు మొదలైన వారు, ఆమెకు వలీ అవుతారు.

ఒకవేళ బంధువుల్లో ఎవరూ లేకపోతే ప్రజానాయకుడే వలీ అవుతాడు. అయితే వలీ ముస్లిమ్, బుద్ధిగల వాడు, యుక్త వయస్సుకు చేరినవాడు అయి ఉండాలి. అవిశ్వాసి, యుక్త వయస్సుకు చేరనివాడు, పిచ్చి వాడు దీనికి తగడు.

## మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٣١٢٦ - [ ١ ] ( متفق عليه ) (٩٣٧/٢)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُنْكَحُ الْأَيِّمُ حَتَّى تُسْتَأْمَرَ. وَلَا تُنْكَحُ الْبِكْرُحَتَّى تُسْتَأْذَنَ". قَالُوْا: "يَا رَسُولَ اللهِ وَكَيْفَ إِذنُهَا؟" قَالَ: "أَنْ تَسْكُتَ".

3126. (1) [2/937-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స), "భర్త లేని స్త్రీ పెళ్ళి స్పష్టంగా ఆమె చెప్పిన తర్వాత, కన్య పెళ్ళి ఆమె అనుమతి తర్వాతనే చేయాలి," అని అన్నారు. దానికి ప్రజలు, "ప్రవక్తా! ఆమె సిగ్గుతో మాట్లాడ లేదు, మరి ఆమె నుండి అనుమతి ఎలా తీసుకోవాలి," అని అడిగారు. దానికి ప్రవక్త (స), 'ఆమె మౌనం, తిరస్కరించక పోవటమే ఆమె అనుమతి,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٣١٢٧ - [ ٢ ] ( صحيح ) (٩٣٧/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "الْأَيِّمُ أَحَقُّ بِنَفْسِهَا مِنْ وَلِيِّهَا وَالْبِكْرُ تُسْتَأْذَنُ فِيْ نَفْسِهَا وَإِذْنُهَا صُمَاتُهَا".

وَفِيْ رِوَايَةٍ: قَالَ: "اَلثَّيِّبُ أَحَقُّ بِنَفْسِهَا مِنْ وَلِيِّهَا وَالْبِكْرُ تُسْتَأْمَرُ وَإِذْنُهَا سُكُوْتُهَا".

وَفِيْ رِوَايَةٍ: قَالَ: "اَلثَّيِّبُ أَحَقُّ بِنَفْسِهَا مِنْ وَلِيِّهَا وَالْبِكْرُ يَسْتَأْذِنُهَا أَبُوْهَا فِيْ نَفْسِهَا وَإِذْنُهَا صُمَاتُهَا". رَوَاهُ مُسْلِمٌ.

3127. (2) [2/937-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "వితంతురాలు తన నికా'హ్ విషయంలో తన సంరక్షకుని కంటే తానే ఎక్కువ హక్కు గలది. కన్యతో ఆమె పెళ్ళి గురించి అనుమతి తీసుకోవాలి. ఆమె మౌనమే ఆమె అనుమతి.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, భర్త లేని స్త్రీలు తమ పెళ్ళి విషయంలో తమ సంరక్షకుని కంటే తామే అధిక అధికారం గలవారు. కన్యతో ఆమె తండ్రి ఆమె వివాహ విషయంలో ఆమె అనుమతి తీసుకోవాలి. ఆమె మౌనమే ఆమె అనుమతి.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, భర్త లేని స్త్రీలు తమ పెళ్ళి విషయంలో తమ సంరక్షకుని కంటే తామే అధిక అధికారం గలవారు. కన్యతో ఆమె తండ్రి ఆమె వివాహ విషయంలో ఆమె అనుమతి తీసుకోవాలి. ఆమె మౌనమే ఆమె అనుమతి. (ముస్లిమ్)

٣١٢٨ - [ ٣ ] ( صحيح ) (٩٣٧/٢)

وَعَنْ خُنَسَاءَ بِنْتِ خِذَامٍ: أَنَّ أَبَاهَا زَوَّجَهَا وَهِيَ ثَيِّبٌ فَكَرِهَتْ ذَلِكَ. فَأَتَتْ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم. فَرَدَّ نِكَاحَهَا. رَوَاهُ الْبُخَارِيُّ وَفِيْ رِوَايَةِ ابْنِ مَاجَهْ: "نِكَاحَ أَبِيْهَا".

3128. (3) [2/938-దృఢం]

'ఖన్‌సా' బిన్‌తె 'ఖిజా'మ్ తండ్రి ఆమె అనుమతి లేకుండా ఆమె పెళ్ళిచేసారు. ఆమె వితంతురాలు. పెళ్ళి పట్ల ఆమె సంతృప్తిగా లేరు. ఆమె ప్రవక్త (స) వద్దకువచ్చారు. తన వృత్తాంతం అంతా వివరించారు. అప్పుడు ప్రవక్త (స) ఆమె తండ్రి చేసిన నికా'హ్‌ను రద్దుచేసారు. (బు'ఖారీ, ఇబ్నె మాజహ్)

٣١٢٩ - [ ٤ ] ( صحيح ) (٩٣٧/٢)

وَعَنْ عَائِشَةَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم. تَزَوَّجَهَا وَهِيَ بِنْتُ سَبْعِ سَنِيْنَ وَزُفَّتْ إِلَيْهِ وَهِيَ بِنْتُ تِسْعِ سِنِيْنَ وَلُعَبُهَا مَعَهَا وَمَاتَ عَنْهَا وَهِيَ بِنْتُ ثَمَانِيْ عَشَرَةَ. رَوَاهُ مُسْلِمٌ.

3129. (4) [2/937-దృఢం]

ప్రవక్త (స) పెళ్ళి 'ఆయి'షహ్ (ర)తో ఆమె వయస్సు 7 సం. ఉన్నప్పుడు జరిగింది. ప్రవక్త (స) వద్దకు పంపినపుడు ఆమె వయస్సు 9 సంవత్సరాలు. ప్రవక్త (స) వద్దకు వచ్చి నప్పుడు తన బొమ్మను కూడా తీసుకొనివచ్చారు. ప్రవక్త (స) మరణించినపుడు ఆమె వయస్సు 18 సంవత్సరాలు.[24] (ముస్లిమ్)

---

24) వివరణ-3129: ఈ 'హదీసు' ద్వారా ఒకవేళ ఇంకా యుక్త వయస్సుకు చేరని అమ్మాయి నికా'హ్ ఎవరితోనైనా చేసివేస్తే నికా'హ్ అయిపోతుంది. 'ఆయి'షహ్ (ర) పెళ్ళి 7 సంవత్సరాల వయస్సులో జరిగింది. అప్పటికి ఆమె ఇంకా యుక్త వయస్సుకు చేర

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٣١٣٠ - [ ٥ ] ( صحيح ) (٩٣٨/٢)

عَنْ أَبِيْ مُوْسَى عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "لَا نِكَاحَ إِلَّا بِوَلِيٍّ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْدَاوُدَ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ

3130. (5) [2/938-దృఢం]

అబూ మూసా (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''సంరక్షకుడు లేనిదే నికా'హ్‌ నెరవేరదు." (అ'హ్మద్‌, తిర్మిజి', అబూ దావూద్‌, ఇబ్నె మాజహ్‌, దారమి)

٣١٣١ - [ ٦ ] ( صحيح ) (٩٣٨/٢)

وَعَنْ عَائِشَةَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "أَيُّمَا امْرَأَةٍ نَكَحَتْ نفسها بِغَيْرِإِذْنِ وَلِيِّهَا. فَنِكَاحُهَا بَاطِلٌ. فَنِكَاحُهَا بَاطِلٌ. فَنِكَاحُهَا بَاطِلٌ. فَإِنْ دَخَلَ بِهَا فَلَهَا الْمَهْرُ بِمَا اسْتَحَلَّ مِنْ فَرْجِهَا. فَإِنِ اشْتَجَرُوْا فَالسُّلْطَانُ وَلِيُّ مَنْ لَا وَلِيَّ لَهُ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ

3131. (6) [2/938-దృఢం]

'ఆయి'షహ్‌ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "స్త్రీ తన సంరక్షకుని అనుమతి లేకుండా చేసుకున్న పెళ్ళి చెల్లదు, ప్రవక్త (స) ఈ విధంగా మూడుసార్లు పలికారు. ఒకవేళ ఆ స్త్రీతో ఆ భర్త సంభోగం చేస్తే, ఆమె ద్వారా లాభం పొంది నందుకు ఆ భర్త తప్పనిసరిగా మహర్‌ చెల్లించాలి. ఒకవేళ స్త్రీ యొక్క సంరక్షకుల విషయంలో భేదాభిప్రాయం తలెత్తితే, సంరక్షకులు లేనివారికి పాలకుడే సంరక్షకుడు. (అ'హ్మద్‌, తిర్మిజి', ఇబ్నె మాజహ్‌, దారమి)

٣١٣٢ - [ ٧ ] ( لم تتم دراسته ) (٩٣٨/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "اَلْبَغَايَا اللَّاتِيْ يُنْكِحْنَ أَنْفُسَهُنَّ بِغَيْرِ بَيِّنَةٍ". وَالْأَصَحُّ أَنَّهُ مَوْقُوْفٌ عَلَى ابْنِ عَبَّاسٍ. رَوَاهُ التِّرْمِذِيُّ

3132. (7) [2/938-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్‌ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, సాక్షులు, సంరక్షకులు లేకుండా తమ పెళ్ళిళ్ళు చేసుకున్న స్త్రీలు వ్యభిచార స్త్రీలు, వాస్తవం ఏమిటంటే 'హదీసు' ఇబ్నె 'అబ్బాస్‌ వద్ద ముగిసింది.[25] (తిర్మిజి')

٣١٣٣ - [ ٨ ] ( لم تتم دراسته ) (٩٣٨/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْيَتِيْمَةُ تُسْتَأْمَرُ فِيْ نَفْسِهَا فَإِنْ صَمَتَتْ فَهُوَ إِذْنُهَا وَإِنْ أَبَتْ فَلَا جَوَازَ عَلَيْهَا". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ

3133. (8) [2/938-అపరిశోధితం]

అబూ హురైరహ్‌ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అనాథ యువతిని ఆమె నికా'హ్‌ గురించి అడిగి తెలుసు కోవాలి. ఆమె మౌనంగా ఉంటే ఆమె మౌనమే అనుమతిగా భావించాలి. ఒకవేళ ఆమె నిరాకరిస్తే ఆమె నికా'హ్‌ చేయ రాదు. బలవంతంగా పెళ్ళిచేయడం ధర్మ సమ్మతం కాదు." (తిర్మిజి', అబూ దావూద్‌, నసాయి')

٣١٣٤ - [ ٩ ] ( لم تتم دراسته ) (٩٣٨/٢)

وَرَوَاهُ الدَّارِمِيُّ عَنْ أَبِيْ مُوْسَى

3134. (9) [2/938-అపరిశోధితం]

దారమి ఈ 'హదీసు'ను అబూ మూసా (ర) ద్వారా ఉల్లేఖించారు.

٣١٣٥ - [ ١٠ ] ( لم تتم دراسته ) (٩٣٨/٢)

وَعَنْ جَابِرٍعَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "أَيُّمَا عَبْدٍ تَزَوَّجَ بِغَيْرِ إِذْنِ سَيِّدِهِ فَهُوَ عَاهِرٌ". رَوَاهُ التِّرْمِذِيُّ وأَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ.

3135. (10) [2/938-అపరిశోధితం]

జాబిర్‌ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, తన యజమాని అనుమతి లేకుండా తన నికా'హ్‌ చేసు కున్న బానిస వ్యభిచారి. (తిర్మిజి', అబూ దావూద్‌, దారమి)

ఎందుకంటే బానిసకోసం యజమాని అనుమతి తప్పని సరి. యజమాని అనుమతి లేకుండా నికా'హ్‌ చెల్లదు.

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٣١٣٦ - [ ١١ ] ( لم تتم دراسته ) (٩٣٩/٢)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: إِنَّ جَارِيَةً بِكْرًا أَتَتْ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فَذَكَرَتْ أَنَّ أَبَاهَا زَوَّجَهَا وَهِيَ كَارِهَةٌ فَخَيَّرَهَا النَّبِيُّ صلى الله عليه وسلم. رَوَاهُ أَبُوْ دَاوُدَ .

---

లేదు. 9 సంవత్సరాల వయస్సులో ఆమె ప్రవక్త (స) వద్దకు వచ్చారు. అప్పటికి ఆమె యుక్త వయస్సుకు చేరి ఉన్నారు. ఎందుకంటే 9 సంవత్సరాల వయస్సులో చాలామంది అమ్మాయిలు యుక్త వయస్సుకు చేరిపో తారు. ఆమె ఆడుకునే బొమ్మ కూడా ఆమె వెంట ఉంది. 'ఆయి'షహ్‌ (ర) ప్రవక్త (స) దాంపత్య జీవితంలో కేవలం 9 సంవత్సరాలు మాత్రమే ఉన్నారు. 18 సంవత్సరాల వయస్సులో వితంతువు కావలసి వచ్చింది.

25) వివరణ-3132: ఎందు కంటే నికా'హ్‌ కోసం సాక్షులు, సంరక్షకుడు ఉండటం తప్పనిసరి.

3136. (11) [2/939-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ఒక యువతి ప్రవక్త (స) వద్దకు వచ్చి, తన తండ్రి తన ఇష్టం లేకుండానే పెళ్ళిచేసాడని, పెళ్ళి పట్ల ఆమె సంతోషంగా లేదని ఫిర్యాదు చేసింది. ప్రవక్త (స) ఆమెకు ఆ పెళ్ళిని కొనసాగించవచ్చు లేదా రద్దు చేయవచ్చు అని అనుమతి ఇచ్చారు. (అబూ దావూద్)

٣١٣٧ - [ ١٢ ] ( لم تتم دراسته ) (٢/٩٣٩)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُزَوِّجِ الْمَرْأَةُ الْمَرْأَةَ وَلَا تزوج الْمَرْأَةُ نَفْسَهَا. فَإِنَّ الزَّانِيَةَ هِيَ الَّتِيْ تُزَوِّجُ نَفْسَهَا". رَوَاهُ ابْنُ مَاجَهْ.

3137. (12) [2/939-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒక స్త్రీ మరొక స్త్రీకి వలీగా ఉండి నికా'హ్ చేయించ లేదు. వలీ లేకుండా తన పెళ్ళి తాను కూడా చేసుకో లేదు. ఎందుకంటే స్త్రీ వలీ లేకుండా తన పెళ్ళి చేసు కుంటే ఆమె వ్యభిచారం చేసినట్టే." (ఇబ్ను మాజహ్)

٣١٣٨ - [ ١٣ ] ( لم تتم دراسته ) (٢/٩٣٩)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ وَابْنِ عَبَّاسٍ قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ وُلِدَ لَهُ وَلَدٌ فَلْيُحْسِنِ اسْمَهُ وَأَدَبَهُ فَإِذَا بَلَغَ فَلْيُزَوِّجْهُ فَإِنْ بَلَغَ وَلَمْ يُزَوِّجْهُ فَأَصَابَ إِثْمًا فَإِنَّمَا إِثْمُهُ عَلَى أَبِيْهِ".

3138. (13) [2/939-అపరిశోధితం]

అబూ స'యీద్, ఇబ్నె 'అబ్బాస్‌ల కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరికైనా సంతానం పుడితే మంచి పేర్లు పెట్టాలి, మరియు మంచి శిక్షణ ఇవ్వాలి, యుక్త వయస్సుకు చేరితే వారి వివాహం చేయాలి, యుక్త వయస్సుకు చేరినా పెళ్ళి చేయక, వారు పాపాలకు పాల్పడితే, ఆ పాపం వారి తండ్రిపై పడుతుంది." (బైహఖీ-షు'అబిల్ఈమాన్)

٣١٣٩ - [ ١٤ ] ( لم تتم دراسته ) (٢/٩٣٩)

وَعَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ وَأَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: "فِيْ التَّوْرَاةِ مَكْتُوْبٌ: مَنْ بَلَغَتْ ابْنَتُهُ اثْنَتَيْ عَشَرَةَ سَنَةً وَلَمْ يُزَوِّجْهَا فَأَصَابَتْ إِثْمًا فَإِثْمُ ذَلِكَ عَلَيْهِ". رَوَاهُمَا الْبَيْهَقِيُّ فِيْ " شُعَبِ الْإِيْمَانِ".

3139. (14) [2/939-అపరిశోధితం]

'ఉమర్ బిన్ 'ఖత్తాబ్, అనస్ బిన్ మాలిక్‌ల కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తౌరాతులో ఇలా వ్రాయబడి ఉంది, "అమ్మాయి 12 సంవత్సరాల వయస్సుకు చేరినా, ఆమె తండ్రి ఆమె వివాహం చేయకుండా ఉండి, ఆమె ఏదైనా పాపానికి పాల్పడితే ఆ పాపానికి ఆమె తండ్రి బాధ్యుడు." (బైహఖీ-షు'అబిల్ఈమాన్)

=====

## ٣- بَابُ إِعْلَانِ النِّكَاحِ وَالْخُطْبَةِ وَالشَّرْطِ

## 3. వివాహ ప్రకటన, ప్రసంగం షరతులు

నిశ్చితార్థం: నికా'హ్‌కు ఉభయ లోకాల్లోనూ చాలా ప్రాధాన్యత ఉంది. నికా'హ్ చేసుకోవటం వల్ల జీవితాన్ని సరిదిద్దుకోవటం జరుగుతుంది. అనేక చెడులనుండి, పాపాల నుండి విముక్తి లభిస్తుంది. విశ్వాసం స్థిరంగా ఉంటుంది. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స)ల ప్రీతి లభిస్తుంది. అయితే షరీ'అత్ ప్రకారం నికా'హ్ చేసుకుంటే ఇవన్నీ లభిస్తాయి. నికా'హ్‌లో కావలసిన తప్పనిసరి విషయాలు వాటిని గురించి పేర్కొనడం జరిగింది. ముస్లిముల్లోని ప్రతి ఒక్కడూ వీటిపై అమలుచేయాలి. కాని చాలామంది నికా'హ్‌లో అధర్మ కార్యాలు, స్వయం కల్పిత మూఢాచారాలను అవలంబిస్తూ ఉంటారు. వీటిలో కొన్ని అవిశ్వాసం వరకు చేర్చేవి కూడా ఉన్నాయి. కొన్ని పాపా లకు గురిచేసేవి, మరికొన్ని నిషిద్ధ కార్యాలకు గురిచేసేవి కూడా ఉన్నాయి. కొన్ని సందర్భాలలో వడ్డీ ధనాన్ని తీసు కొని ఇటువంటి ఆచారాలను నెరవేరుస్తారు. వడ్డీ తీసుకోవటం మహా పాపం, అంతే కాకుండా వడ్డీ డబ్బు వల్ల ఆస్తి అంతా నాశనం అవు తుంది. జీవితమంతా ఆ భారం క్రింద గడచిపోతుంది. ఇక్కడ మేము కొన్ని అధర్మ కార్యాలను, ఆచారాలను పొందుపరిచాము.

నిశ్చితార్థంలోని కల్పిత కార్యాలు: కొన్ని చోట్ల నిశ్చితార్థం సందర్భంగా మంగలివాడు ఉత్తరం తీసు కొని వస్తాడు, అతనికి కృతజ్ఞతగా ఏదైనా ఇవ్వడం జరుగుతుంది. ఇంకా దాన్ని తప్పనిసరిగా భావిస్తారు. కాని ఇస్లామ్ ధర్మంలో దానికి ఎటువంటి స్థానమూ లేదు. ప్రవక్త (స) పెళ్ళి అయింది. అతని (స) కుమార్తెల పెళ్ళి జరిగింది. కాని కృతజ్ఞతా పూర్వ కంగా ఏదీ తిని పించలేదు, డబ్బూ ఇవ్వ లేదు. కొన్ని చోట్లలో అమ్మాయి తండ్రి కొంత డబ్బు పెళ్ళి కొడుకు వారికి ఇస్తాడు. అతడు దాన్ని తీసుకున్న తరువాత నిశ్చి తార్థం జరిగినట్లు భావించబడుతుంది. ఇది హిందు వుల ఆచారం. ఇటువంటి ఆచారాలకు దూరంగా ఉండాలి. కేవలం మాట్లాడుకుంటే సరిపోతుంది.